క్రీడల్లో గెలుపోటములు సహజం

- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర : క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

దేవరకద్ర, జనవరి 7 : క్రీడల్లో గెలుపోటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలని ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని డోకూర్‌లో గ్రామానికి చెందిన ప్రేమ్‌కుమార్, సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దారుఢ్యాన్ని పెంచుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే క్రీడాకారులను పరిచయం చేసుకొని, టాస్ వేసి పోటీలు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ యజ్ఞభూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భారతమ్మ, మాజీ జెడ్పీటీసీ లక్ష్మీకాంత్‌రెడ్డి, అంజిరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, భీంరెడ్డి, వర్మ, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యం

- నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పర్ణికారెడ్డి

కోయిలకొండ, జనవరి 7 : మారుమూల గ్రామాల్లో విద్య, వైద్య సేవలకు అధిక ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు నారాయణపేట ఎమ్మెల్యే డాక్టర్ పర్ణికారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లి, సురారం గ్రామాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందిస్తామని వెల్లడించారు. ఎల్లారెడ్డిపల్లిలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించి పరీక్షలు నిర్వహించారు. సురారంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్‌రెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడిగా అనీల్‌కుమార్

మక్తల్ అర్బన్, జనవరి 7 : ఆర్యవైశ్య సంఘం మండలాధ్యక్షుడిగా అనీల్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం పట్టణంలోని కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం కమిటీ సమావేశంలో అనిల్‌కుమార్‌ను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు

మహబూబ్‌నగర్ టౌన్, జనవరి 7 : జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ డైట్ కళాశాల మైదానంలో విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. జీకే మాస్టర్ షోటోకాన్ ఆలిండియా చీఫ్ ఇన్‌స్ట్రక్టర్ కృష్ణయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బెల్టులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే శిక్షణ అందజేసి ప్రతిభ ఆధారంగానే బెల్టులు ప్రదానం చేస్తున్నామని తెలిపారు. కనీసం విద్యార్థులు మూడు సంవత్సరాలకుపైగా శిక్షణ తీసుకుంటే కరాటే శిక్షణ ప్రావీణ్యం వస్తుందని, మాస్టర్లు ప్రత్యేక దృష్టి సారించి విద్యార్థులకు నాణ్యమైన శిక్షణ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పీపీ రఘుపతి, ఖాజామైనొద్దీన్, మాస్టర్లు రవికుమార్, శ్రీధర్, అఖిలేశ్వర్‌రెడ్డి, పవన్‌కుమార్, మహిమాన్విత, కల్యాణ్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి, బ్యాంకులు, ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్లు, మరియు ప్రభుత్వ ప్రాధికారములన్నింటికీ ఇందుమూలముగా తెలియజేయడము ఏమనగా, నా క్లయింటు శ్రీ N.G. లింగన్న గారు, నారాయణపేట జిల్లా, కృష్ణా మండలం, గుడేబల్లూరు గ్రామ శివారులో గల సర్వే నెం.112లో 13 ఎకరాల 5 గుంటలు భూమిని, (హద్దులు తూ: సర్వే నెం.110, ప: సర్వే నెం.113 మరియు 114, ఉ: సర్వే నెం.111 మరియు 114, ద: సర్వే నెం.113) మరియు సర్వే నెం.114లో 1 ఎకరా భూమిని (హద్దులు తూ: సర్వే నెం.114, ప: సర్వే నెం.114, ఉ: సర్వే నెం.116, ద: సర్వే నెం.112 & 113) అనగా మొత్తం 14 ఎకరాల 5 గుంటల భూమిని కొనదలచి ఆ భూమి యొక్క యజమానులు మరియు పట్టాదారులు అయిన (1) శ్రీమతి తోగిరి పార్వతి W/o తోగిరి మల్లప్ప, R/o గుడేబల్లూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణపేట జిల్లా, (2) శ్రీమతి కస్తూరి W/o బిట్టి నర్సప్ప, R/o గుడేబల్లూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణపేట జిల్లా, (3) పోలా హరికృష్ణ S/o పోలా ప్రకాష్, R/o గుడేబల్లూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణపేట జిల్లా, (4) ఎట్టెం నరేందర్ రెడ్డి S/o ఎట్టెం పాపి రెడ్డి, R/o గుడేబల్లూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణపేట జిల్లా, (5) పానుగోటి శోభా రాణి W/o శ్రీనివాసరావు, R/o గుడేబల్లూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణపేట జిల్లా, (6) పి.బుచ్చిరెడ్డి S/o నర్సి రెడ్డి, R/o గుడేబల్లూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణపేట జిల్లా, (7) కుడుముల శ్రీనివాస్ రెడ్డి S/o యాదగిరి రెడ్డి, R/o గుడేబల్లూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణపేట జిల్లా, (8) తోగిరి మల్లప్ప S/o తోగిరి హన్మంతు, R/o గుడేబల్లూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణపేట జిల్లా, (9) G. వెంకటేష్ S/o నర్సిములు, R/o గుడేబల్లూర్ గ్రామం, కృష్ణా మండలం, నారాయణపేట జిల్లా అను వారి వద్ద విక్రయ ఒప్పందము (agreement for sale) కుదుర్చుకొని అందుకు సంబంధించిన అగ్రిమెంట్లు వ్రాసుకోదలుచుకున్నారు. ఐతే పై తెలిపిన పట్టాదారులు పై తెలిపిన తమ పేరిట గల భూమికి సంబంధించి తాము ఇంతకు ముందు ఎలాంటి క్రయ విక్రయాలు గాని, తాకట్టులు గాని, తనఖాలు గాని, విక్రయ ఒప్పందాలు గాని, సెటిల్మెంట్లు గానీ, ఇతరత్రా ఎలాంటి లావాదేవీలు గాని జరుపలేదని క్లయింటుకు తెలిపినారు. కాబట్టి సదరు ఆస్తిపై ఎలాంటి హక్కులు ఉన్నా గాని, లేదా పై తెలిపిన ఆస్తిని నా క్లయింటు కొనుగోలు చేయడంలో గాని ఎవరికైనను ఏవైనా చట్టపరమైన అభ్యంతరాలు గాని ఉన్నచో, తమ అభ్యంతరాలను సంబంధిత డాక్యుమెంట్లతో పాటు ఈ ప్రచురణ తేదీ నుండి ఏడు రోజుల లోపు దిగువ తెలుపబడిన అడ్వకేటును సంప్రదించగలరు. నిర్ణీత సమయములోగా చెల్లుబాటు అయ్యే మరియు చట్టబద్ధమైన ఆక్షేపణలు ఏవీ రానట్లైతే, సదరు ఆస్తిని నా క్లయింట్లు ఎలాంటి అభ్యంతరాలు లేదా థర్డ్ పార్టీ క్లెయిములు లేవని భావిస్తూ, కొనుగోలు చేయడం జరుగును. మరియు ఆ తరువాత ఎలాంటి ఆక్షేపణలు వచ్చినా, అవి అంగీకరించబడవు.

శ్రీ మల్లికార్జున్ మరియు **సురేంద్రాచారి వి**
న్యాయవాదులు, # 1-6-41/12, సత్యసాయి కాలనీ,
నారాయణపేట టౌన్ మరియు జిల్లా. సెల్ నెం. 8977619064.

నేటి నుంచి తాత్కాలిక ఆధార్ సెంటర్

మక్తల్ టౌన్, జనవరి 7 : నేటి నుంచి మూడు రోజులపాటు తాత్కాలిక ఆధార్ సెంటర్‌ను ప్రారంభించడం జరుగుతుందని తాసీల్దార్ సువర్ణరాజ్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. మక్తల్ ప్రజల విజ్ఞప్తి మేరకు మక్తల్‌లో ఆధార్ సెంటర్‌ను తాత్కాలికంగా ప్రారంభించాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశాలు జారీ చేశారు. మక్తల్ ఐకేపీ సెంటర్లు మూడు ఆద ర్శ కేంద్రాలను 8వ తేదీ నుంచి 10వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అందుబాటు లో ఉంటుందని తెలిపారు. అవకాశాన్ని మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

10న సర్వసభ్య సమావేశం

నారాయణపేట రూరల్, జనవరి 7 : మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 10వ తేదీన (బుధవారం) ఉదయం 11 గంటలకు ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో వెంకటయ్య ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ప్రముఖ MK హాస్పిటల్, న్యూటౌన్, మహబూబ్‌నగర్ నందు రిసెప్షన్ నిస్ట్, ఫార్మసిస్ట్, హౌస్ కీపింగ్, నర్సింగ్ స్టాఫ్, మరియు సూపర్‌వైజర్ కావలెను. Cell: 8328035779, 9311080108
NT-MBNR

EMI PLOTS

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

పొరపాట్లు లేకుండా నమోదు చేయాలి

- అదనపు కలెక్టర్ మోహన్‌రావు

బాలానగర్ : ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

దామరగిద్ద : డాటా ఎంట్రీని పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి గోపాల్‌నాయక్

బాలానగర్, జనవరి 7 : ప్రజాపాలన దరఖాస్తులను పరిశీలించి, పొరపాట్లు లేకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అదనపు కలెక్టర్ మోహన్ రావు సూచించారు. మండల కేంద్రంలో తాసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో ఆరు గ్యారెంటీలపై వచ్చిన దరఖాస్తుల డాటా ఎంట్రీ ప్రక్రియను ఆదివారం ఆయన మండల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాటా ఎంట్రీ ప్రక్రియలో తలెత్తే ఇబ్బందులను తాసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ బాబురావు, ఎంపీడీవో కృష్ణారావు, ఆర్ఐ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

అలసత్వం వహిస్తే చర్యలు

నవాబ్‌పేట, జనవరి 7 : ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్ చేయడంలో అలసత్వం వహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని తాసీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఆన్‌లైన్ నమోదు కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదనపు కలెక్టర్ మోహన్‌రావు తనిఖీకి వచ్చిన సమయంలో రెవెన్యూ కార్యాలయంలోని రికార్డు గదికి తాళం ఉండడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలనకు చెందిన వివిధ గ్రామాల ఆరు గ్యారెంటీల ఫారాలను రికార్డు గదిలో పెట్టి వెళ్లిపోయారు. అదనపు కలెక్టర్ వచ్చే సమయానికి డాటా ఆపరేటర్లు, పంచాయతీ కార్యదర్శులు వచ్చినా రికార్డు గది తాళాలు రెవెన్యూ సిబ్బందితో ఉండడంతో డాటా ఎంట్రీ ప్రారంభించలేదు. ఎందుకు ప్రారంభించలేదని అదనపు కలెక్టర్ అడగ్గా తాళాలు లేవని చెప్పడంతో రెవెన్యూ అధికారులపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రికార్డు గదికి గల తాళాన్ని పగులగొట్టి ఫారాలను బయటకు తీసి ఆన్‌లైన్ ప్రక్రియ ప్రారంభించారు. తాసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాల్లో చేపడుతున్న ఆన్‌లైన్ ప్రక్రియను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈనెల 17వ తేదీ నాటికి ఎంట్రీ పూర్తి కావాలని సూచించారు. అలసత్వం వహించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. నవాబ్‌పేట మండలంలో 25 కంప్యూటర్లతో ఆన్‌లైన్ ప్రక్రియ కొనసాగుతుందని వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సుధాకర్, తాసీల్దార్ మల్లికార్జునరావు, ఎంపీడీవో శ్రీలత, ఎంపీవో భద్రునాయక్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

దామరగిద్దలో..

దామరగిద్ద, జనవరి 7 : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రజాపాలన దరఖాస్తుల డాటా ఎంట్రీ కార్యక్రమాన్ని ప్రత్యేకాధికారి గోపాల్‌నాయక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్ణీతసమయంలో డాటా ఎంట్రీ తప్పులు లేకుండా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, పంచాయతీ కార్యదర్శులు రాజయ్యగౌడ్, వెంకట్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కోయిలకొండలో..

కోయిలకొండ, జనవరి 7 : మండలంలో ఆరు గ్యారెంటీల దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నట్లు తాసీల్దార్ భరత్‌గౌడ్, ఎంపీడీవో జయరాం తెలిపారు. ఆదివారం మండల సమావేశపు హాలులో పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ సిబ్బందితో దరఖాస్తులను కంప్యూటరీకరణ చేయించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో నసీర్‌అహ్మద్ పాల్గొన్నారు.

ఇంటింటికీ అయోధ్య అక్షింతలు పంపిణీ

మక్తల్ అర్బన్ : అంక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

మక్తల్ అర్బన్, జనవరి 7 : పట్టణంలో ఇంటింటికీ అయోధ్య అక్షింతలను ధార్మిక సంఘాల సభ్యులు పంపిణీ చేస్తున్నారు. ఆదివారం పట్టణంలోని వినాయక్‌నగర్‌లో ధార్మిక సంఘం సభ్యులు ఇంటింటికీ తిరిగి అక్షింతలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాకేశ్, సిరి, గిరి, శ్రీనివాస్‌రావు తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, జనవరి 7 : అయోధ్య రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ నుంచి వచ్చిన అక్షింతలను ఆదివారం మండలంలోని పెద్దరేవల్లి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఇంటింటికీ తిరిగి పంపిణీ చేశారు.

దేవరకద్ర మండలంలో..

దేవరకద్ర, జనవరి 7 : మండలంలోని లక్ష్మీపల్లిలో ఆదివారం అయోధ్య రాముడి అక్షింతలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ అక్షింతలు, కరపత్రాలను చేశారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయంలో వార్షిక వేడుకలు

ఆలయంలో శివుడికి అభిషేకం చేస్తున్న భక్తులు

జడ్చర్లటౌన్, జనవరి 7 : మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో ఆదివారం వైభవంగా వా ర్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆలయంలోని శివాలయం ఏకాదశి రుద్రాభిషేకం జరిపారు. వేదపండితుల మంత్రోచ్చారణాలతో భ క్తులు శివుడికి 11 పర్యాయాలు రుద్రం చేస్తూ రుద్రాభిషేకం, పంచామృతాభిషేకం నిర్వహించారు. ఆంజనేయస్వామి ఆలయంలో గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, దక్షణామూర్తి, నవగ్ర హ విగ్రహాలను అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు మనోహార్, లలిత, రామకృష్ణ, గోపమ్మ, మహేశ్వర్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రభాకర్, సంజీవ్‌గురూజీ, సత్యసాయి సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

హజ్రత్ ఖాజా అబ్దుల్లాబిన్ సిద్దిఖీ చిస్తీ దర్గా ఉర్సు వేడుకలు

ఉర్సు ఉత్సవాలకు ముస్తాబైన దర్గా

జడ్చర్లటౌన్, జనవరి 7 : మున్సిపాలిటీలోని రైల్వేస్టేషన్ సమీపంలోని హజ్రత్ ఖాజా అబ్దుల్లాబిన్ సిద్దిఖీ చిస్తీ(యాబా) దర్గా ఉర్సు ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆదివారం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. సోమవారం గంధోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అబ్దుల్‌కలాం కాలనీలోని పీఠాధిపతి కిజన్ బిన్‌హసన్ స్వగృహం నుంచి గంధోత్సవం ప్రారంభమై పట్టణ ప్రధాన కూడళ్ల మీదుగా దర్గాకు చేరుకొన్నది. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి హాజరుకానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈనెల 9వ తేదీ దీపారాధన, 10న ఖత్మేఖురాన్ పఠనం కార్యక్రమాల అనంతరం ఉర్సు ఉత్సవాలు ముగియనున్నాయి. దర్గా ఉర్సు ఉత్సవాల్లో భాగంగా తెలంగాణలోని వివిధ ప్రాంతాలతోపాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు తరలిరానున్న నేపథ్యంలో అన్ని విధాలా ఏర్పాట్లు గావించినట్లు నిర్వాహకులు తెలిపారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

మూసాపేట(అడ్డాకుల), జనవరి 7 : అడ్డాకుల మండలంలోని కన్మనూరుకు చెందిన బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీనివాసులు సాగర్ చికిత్స పొందుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సంతాపం తెలుపుతూ బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థికసాయం పంపించారు. ఈ సాయాన్ని పెద్దమందడి జెడ్పీటీసీ రఘుపతిరెడ్డి, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు వేణుయాదవ్ స్థానిక నాయకులతో కలిసి అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దయాకర్, సర్పంచ్ సుమతమ్మ, భీంరెడ్డి, ఎంపీటీసీ గణేశ్, ఉపసర్పంచ్ రాజవర్ధన్‌రెడ్డి, శ్రీధర్, సురేశ్, రఘువర్ధన్‌రెడ్డి, శాంతన్న, వెంకటయ్య తదితరులు ఉన్నారు.

నలుగురిపై కేసు నమోదు

గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఫిబ్రవరి 2023న కన్మనూరులో తాజొద్దీన్, ఖదీర్ అనే వ్యక్తులు గోవిందుతో గొడవ పడుతుండగా ఇద్దరిని సముదాయించడానికి వెళ్లిన బీఆర్‌ఎస్ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీనివాసులు వెళ్లాడు. గొడవ జరగకుండా ఇద్దరి ని సముదాయించాడు. శ్రీనివాసులుపై తాజొద్దీన్, ఖదీర్‌లతోపాటు మరికొందరు కలిసి ఉద్దేశపూర్వకంగా పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసి కేసు నమోదు చేయించారు. ఈ విషయమై శ్రీనివాసులు ఇటీవల మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కోర్టులో హాజరై తిరిగి వెళ్తుండగా తీవ్ర మానస్తాపానికి గురై కింద పడిపోయినట్లు తెలిపారు. దీంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతిచెందాడు. ఈ విషయంపై తాజొద్దీన్, ఖదీర్, సుజీవన్‌రెడ్డి, శేఖర్‌లు శ్రీనివాసులు ను కొంతకాలంగా మానసికంగా ఇబ్బందులకు గురిచేశారని, ఇటీవల కాలంలో కేసు ఉపసంహరణ చేసుకోవాలంటే తమకు క్షేమాపన చెప్పాలని ఇబ్బందులకు గురిచేసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు అడ్డాకుల పోలీస్‌స్టేషన్‌లో శనివారం మృతుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశా రు. అయినా పోలీసులు కేసు నమోదు చేయకపోవడంతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కలుగజేసుకొని ఉన్నతాధికారులతో మాట్లాడడంతో కేసు నమోదు చేసినట్లు బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. ఈ విషయంపై అడ్డాకుల ఎస్సై మాధవరెడ్డిని వివరణ కోరగా కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు తెలిపారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

మిడ్జిల్ : ఆర్థిక సాయం అందజేస్తున్న స్నేహితులు

మిడ్జిల్, జనవరి 7 : మండలంలోని వేముల గ్రామానికి చెందిన ఆవుల మల్లేశ్ అనారోగ్యంతో బాధపడుతు ఇటీవల మృతి చెందాడు. కుటుంబానికి పెద్దదిక్కు మల్లేశ్ మృతి చెందడంతో తనతోపాటు చదువుకున్న 2003–04 విద్యా సంవత్సరం మిత్రులు ఆదివారం మల్లేశ్ కుటుంబ సభ్యులను ఓదార్చి రూ.30వేలు అర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో ఎండీ మాసుం, బాబా, రాజేశ్, పాండు, ప్రకాశ్‌గౌడ్, రామాంజనేయులుగౌడ్, బాలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్‌లో..

మహబూబ్‌నగర్, జనవరి 7 : మనమందరం కలిసి మెలిసి చదువుకున్నాం.. ఎవరికీ ఆపద వచ్చినా ఆర్థికంగా వెనుకబడిన వారిని అక్కున చేర్చుకొని మనతోపాటు వారిని ముందుకు తీసుకెళ్తామని తీర్మానం చేసుకున్నారు. 1988–89 విద్యా సంవత్సర పదో తరగతి విద్యార్థులు. ఆదివారం జిల్లా కేంద్రంలో మూసాపేట మండలంలోని జెడ్పీహెచ్‌ఎస్ 1988–89 విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు.

తప్పిన ప్రమాదం

మూసాపేట, జనవరి 7 : బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో నడపడం వల్ల పెనూ ప్రమాదం నుంచి ప్రయాణికులకు ముప్పు తప్పింది. ప్రైవేట్ ఆరెంజ్ ట్రావెల్స్ ఏసీ బస్సు అదుపుతప్పి డివైడర్ ఎక్కింది. వివరాల్లోకి వెళ్తే.. ఆరెంజ్ ట్రావెల్స్‌కు చెందిన ఓటీటీ 6నంబర్ గల బస్సు శనివారం రాత్రి బెంగుళూరు నుంచి 26మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలు దేరింది. మార్గ మధ్యలో ఆదివారం తెల్లవారుజామున మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట మండలంలోని జానంపేట గ్రామం దాటిన తర్వాత జాతీయ రహదారిపై ఉన్న మలుపు వద్దకు రాగానే, డ్రైవర్ ఫోన్ కాళల వద్ద పడిపోయింది. డ్రైవర్ కిందకు వంగి ఫోన్ తీసుకోవడానికి ప్రయత్నించగా, అదుపుతప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ పైకి దూసుకెళ్లింది. పోలీసులను వివరణ కోరగా తమకెలాంటి ఫిర్యాదు అందలేదని తోసిపుచ్చారు.

ఎన్‌సీసీ పరీక్ష విజయవంతం

పాలమూరు, జనవరి 7 : పట్టణంలోని గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలలో ఆదివారం జరిగిన ఎన్‌సీసీ పాఠశాల స్థాయి ఏ సర్టిఫికెట్ పరీక్ష విజయవంతంగా ముగిసిందని ఎన్‌సీసీ లెఫ్టినెంట్ లక్ష్మణ్‌గణేశ్ తెలిపారు. జేడీ, జేడబ్ల్యూ విద్యార్థులకు రెండేండ్లుగా మిలిటరీ శిక్షణ ఇచ్చామని, ఈ పరీక్షకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 574మంది విద్యార్థులు పాల్గొన్నట్లు ఆయన వెల్లడించారు. కార్యక్రమంలో కుల్‌దీప్‌సింగ్, జర్నల్‌సింగ్, రామకృష్ణ, శంకరయ్య, లక్ష్మణ్ పాల్గొన్నారు.

నేడు బీఆర్‌ఎస్ సమావేశం

పాలమూరు, జనవరి 7 : మహబుబ్‌గనగర్ మండల బీఆర్‌ఎస్ నాయకుల సమావేశం సోమవారం 10గంటలకు న్యూటౌన్ పార్టీ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ సుధా ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. సమావేశానికి మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ హాజరవుతారని, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు హాజరుకావాలని కోరారు.

ఎయిడ్స్ నియంత్రణపై కళాజాత ప్రదర్శన

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, జనవరి 7 : ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు కళాజాత ప్రదర్శన ద్వారా అవగాహన కల్పించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తిరుమల దేవునిగుట్ట, ఏనుగొండ సగర కాలనీలో ఎయిడ్స్ వ్యాధిపై కళాజాత ప్రదర్శనలు నిర్వహించారు. జిల్లాలోని సంపూర్ణ సురక్ష కేంద్రాల్లో హెచ్ఐవీ తదితర వ్యాధుల గురించి పూర్తిగా సమాచారాన్ని, సలహాలను పొంది ప్రతిఒక్కరూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వెన్నెల కల్చరల్ ఆకాడమీ కళాకారులు రవిశంకర్, యాదగిరి, నర్సింహులు, కడపయ్య, జ్యోతి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

మైసమ్మ దేవతకు విశేష అలంకరణ

నవాబ్‌పేట, జనవరి 7 : మండలంలోని ఫతేపూర్ మైసమ్మ దేవత బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి విశేష అలంకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగానే అమ్మవారిని సుందరంగా అలంకరిం చి, భక్తులు, దేవాలయ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయ ప్రాంగ ణం భక్తులతో కిక్కిరిసి పోయింది. కార్యక్రమం లో చైర్మన్ కృష్ణయ్య, ఈవో మదనేశ్వర్‌రెడ్డి, సర్పంచ్ జంగమ్మ, నారాయణరెడ్డి ఉన్నారు.

మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

కోయిలకొండ, జనవరి 7 : మండలంలోని గార్లపాడ్‌లో రైస్‌సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత శిక్షణ ముగింపులో మహిళలకు ఆదివారం కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు అమరేందర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు స్వయం ఉపాధి కల్పన కోసం రైస్ సంస్థ ద్వారా 3 నెలలు ఉచిత శిక్షణ అందించి రూ.10వేల విలువ గల కుట్టుమిషన్, ఇతర వస్తులను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ విజయలక్ష్మి, సంస్థ సభ్యులు రవీందర్‌రెడ్డి, నరేశ్‌రెడ్డి, అరుణ్‌కుమార్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, సత్యపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

అపూర్వ సమ్మేళనం

పాలమూరు, జనవరి 7 : బేసిక్ ప్రాక్టిసింగ్ ఉన్నత పాఠశాలలో 1972లో పదో తరగతి చదవిన పూర్వ విద్యార్థులు ఆదివారం జయప్రకాశ్ నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో అత్మీయ సమ్మేళనం నిర్వహించారు. గతంలో చదువుకున్న జ్ఞాపకాలను గుర్తుచేసుకొని తరగతిలో పాఠాలు బోధించిన ఉపాధ్యాయులు సత్యనారాయణ, సదానందంను సన్మానించారు.

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

శబరిమలై బయలుదేరిన స్వాములు

రాజాపూర్ : తిర్మలాపూర్‌లో అయ్యప్పస్వామికి అభిషేకం చేస్తున్న స్వాములు

బాలానగర్/రాజాపూర్, జనవరి 7 : మండలంలోని పెద్దాయపల్లి గ్రామ శివారులో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీనివాసులు గురుస్వామి ఆధ్వరంలో ఇరుముడి ధారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శబరిమలై బయలుదేరారు. రాజాపూర్ మండలం తిర్మలాపూర్‌లోని భ్రమారంభ మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో ఆదివారం అయ్యప్ప స్వాముల ఇరుముడి, పడి పూజను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబు గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి ఇరుముడి కట్టుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మహేశ్వరి, మహిపాల్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, గురుస్వాములు గోవర్ధన్‌రెడ్డి, రామకృష్ణాగౌడ్, నర్సింహులుగౌడ్, నర్సింహులు, మల్లయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, పుల్లారెడ్డి, యాదయ్య, దశరథరెడ్డి, విష్ణు పాల్గొన్నారు.

బిల్లు చెల్లించినా పని చేయలేదు

నవాబ్‌పేట, జనవరి 7 : దేపల్లి గ్రామంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ఆరు నెలల కిందట గ్రామ పంచాయతీ నుంచి అడ్వాన్స్‌గా రూ.లక్ష బిల్లు చెల్లించినా ఉపసర్పంచ్ భర్త దామోదర్ పని చేయలేదని స్థానిక నాయకుడు వెంకటేశ్‌గౌడ్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరు నెలల కింద అడ్వాన్స్‌గా బిల్లు చెల్లిస్తే.. 10 రోజుల కిందట పని పూర్తి చేశాడన్నారు. ప్రస్తుతం చెల్లించాల్సిన బిల్లు కేవలం అరవై వేలు మాత్రమేనని తెలిపారు. పెండింగ్ బిల్లును మేము ఆపామని చెప్పడం సమంజసం కాదన్నారు. నాణ్యతపై విచారణ చేసిన తర్వాత బిల్లు ఇవ్వమని చెప్పామన్నారు. కుటుంబ కలహాలతో క్రిమిసంహారక మందు సేవించాడని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రాంచంద్రయ్య, రమేశ్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.

ఇసుక డంపులు సీజ్‌చేసిన అధికారులు

నారాయణపేట రూరల్, జనవరి 7 : మండలంలోని శాసన్‌పల్లి శివారులోని పొలాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను శనివారం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రతాప్‌రెడ్డి సీజ్ చేసి పంచనామా చేపట్టారు. నర్సింహులు, శివ, భగవంతులకు చెందిన ఇసుక డంపులను సీజ్ చేసి నివేదిక ను ఎస్సై విజయ్‌కుమార్‌కు అందజేసినట్లు ఆర్ఐ తెలిపారు.